ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం | 16 | మే | 2025 | పేజీలు: 3


## నేడు నిర్మల్‌లో రాష్ట్ర రెవెన్యూ మంత్రి
## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల



2

# నూతన చట్టం ప్రకారం
# భూసమస్యల పరిష్కారానికి చర్యలు



## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో మే,15 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్ర తిష్టాత్మకంగా ప్రారంభించిన నూతన చట్టం ప్రకారం భూ స మస్యలు సత్వరమే పరిష్కరి స్తామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. భోరజ్ మం డలం రాంపూర్ టి , ఫౌజాపూ ర్ గ్గ్రామాలలో గురువారం భూ భారతి రెవెన్యూ సదస్సు లో పాల్గొని దరఖాస్తులను జి ల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలిం చారు. ఈ సందర్భంగా రెవె న్యూ గ్రామసభల ద్వారా ఆర్జీ లను స్వీకరించి నూతన చట్టం ప్రకారం భూ సమస్యలు పరి ష్కారానికి చర్యలు తీసుకుం టున్నట్లు జిల్లా కలెక్టర్ తెలి పారు. భోర జ్ పైలెట్ మండ లంగా ఎంపికైన నేపథ్యంలో మండలాల్లోని గ్రామాలను రో జువారీగా దరఖాస్తులను స్వీక రిస్తూన్నారు. ఈ సందర్భంగా రాంపూర్ టి, ఫౌజ్ పూర్ గ్రా మాలను సందర్శించి ఏర్పాటు చేసిన భూ భారతి రైతు సద స్సులో పాల్గొని రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను ప రిశీలించారు.భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహి స్తున్నట్లు, ప్రజలు ఈ సదస్సు లను సద్వినియోగం చేసుకోవా లని , రాష్ట్ర వ్యాప్తంగా భూ భా రతి చట్టం అమలులో భూ స మస్యల పరిష్కారానికి రెవె న్యూ సదస్సులు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సు లో పాల్గొనాలని, ..మిగతా 3లో

# రెవెన్యూ రికార్డులు పకడ్బందీగా నిర్వహించాలి



## కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే15 ,( ప్రజాజ్యోతి). రెవెన్యూ రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మండలాల్లో పెండింగ్‌లో ఉన్న భూసమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. భూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. అటవీశాఖతో ఉన్న భూ వివాదాలపై రెవెన్యూ, అటవీశాఖల అధికారులు కలిసి సర్వే చేసి సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి మండలానికి సంబంధించిన భూముల వివరాలతో సమగ్ర ప్రొఫైల్ తయారు చేయాలని, ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి చట్టాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న కుంటాల మండలంలో ప్రస్తుతం ఉన్న భూ సమస్యల పరిష్కార దశలను కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహసిల్దార్లు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతితో బాధ్యతలు మరింత అధికమవుతాయి

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**ఎఆర్ లో 7 గురుకి కానిస్టేబు ల్ నుండి హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి**

**పదోన్నతి పొందిన అధికారుల కు నిర్మల్,జగిత్యాల్ జిల్లాలకు బదిలీ**

**పదోన్నతి పొందిన అధికారుల కు శుభాకాంక్షలు తెలిపిన జి ల్లా ఎస్పీ**

**ఆదిలాబాద్ బ్యూరో మే 15, (ప్రజా జ్యోతి)** పదోన్నతితో బాధ్యతలు మరిం అధిక మవుతాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎ స్ తెలిపారు. గురువారం స్థా నిక పోలీసు ముఖ్య కార్యాల యంలో ఏ ఆర్ కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ పదో న్నతి పొందుతున్న 7 మంది అ ధి కారులను పోలీసు ముఖ్య కార్యాలయానికి ఆహ్వానించి భుజాలకు పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి అభినందనలు తెలిపారు. పదోన్నతి పొందిన అధికారులు ఎన్ కిషన్ రావు, ఎం అశోక్, జే.దుదిరామ్, ఆర్. గోవింద్, ఎల్ దినేష్, ఎన్. అర వింద్, ఆర్. రామారావు ఉన్నా రు. వీరందరికీ జిల్లా ఎస్ పీ ప దోన్నతి పొందిన శుభ సంతో షం సమయంలో శుభా కాంక్ష లు తెలిపారు. వీరందరికీ జోన్ పరిధిలో ఉన్న నిర్మల్, జగిత్యా ల జిల్లాలలో ఖాళీలను బట్టి బదిలీలు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, సీసీ కొండరాజు, పోలీస్ అసోసియే షన్ అధ్యక్షుడు పెంచాల వెంక టేశ్వర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ఖానాపూర్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాలే టార్గెట్

### ఎమ్మెల్యే బొజ్జును ప్రశంసించిన మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలచారి

ఖానాపూర్ మే 15 (ప్రజాజ్యోతి ) ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే యువకుడు ఉత్సాహవంతుడు ఆదివాసి పోరు బిడ్డ పటేల్ నియోజకవర్గంలో కార్యకర్తల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో మెలిగే తీరును కేంద్ర మంత్రి సముద్రాలవేణుగోపాల చారి ప్రశంసించారు స్థానిక సంస్థలు ఎన్నికలు సర్పంచ్ వార్డు సభ్యులు మున్సిపల్ కౌన్సిలర్ ఎంపిటిసి జడ్పిటిసిలే టార్గెట్గా క్షేత్రస్థాయిలో కార్యకర్తలు పనిచేసి విజయాన్ని సాధించే లక్ష్యంగా ముందుకెళ్లాలని ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న సందర్భంగా మాజీ కేంద్ర మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి అన్నారు హామీ ఇచ్చిన అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న దాన్ని ప్రచారం చేయడంలో విఫలమయ్యామని అన్నారు రైతుబంధులో 99 శాతం సక్సెస్ అయ్యామని దీన్ని ఆధారంగా చేసుకొని టిఆర్ఎస్ బిజెపి అసత్య ప్రచారాలు చేస్తున్న తిప్పి కొట్టే స్థాయిలో లేకపోవడం దురదృష్టకరమన్నారు ఉప ఎన్నికల్లో దళిత బంధు ప్రవేశపెట్టి అక్కడే వందలాది మందికి ఇచ్చి మిగతా నియోజకవర్గ అమలు కాకపోయినా దాని నిలదీయకపోవడం విచారకరమన్నారు గత



ప్రభుత్వంలో ప్రతి విషయాన్ని గోరంతలు కొండంతల చేసి పథకాలపై పాలాభిషేకాలు చేస్తుంటే ఎన్ని సంక్షేమ పథకాలు చేసిన మన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంకా మూడు సంవత్సరాలుగా ఎన్నో కార్యక్రమాలు చేసే సమయం ఉన్న కార్యకర్తలు నాయకులు దీటుగా ప్రజల్లోకి వెళ్లకపోవడం భావ్యం కాదని తెలిపారు

**ప్రజాసేవలో ఉండే వ్యక్తికే ప్రాధాన్యతనిస్తాం: పైరవీలకు తావు లేదు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెల్లడి :**

ఖానాపూర్ నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో నిరంతరం ప్రజాసేవలో ఉన్న వ్యక్తికే ప్రాధాన్యత ఇస్తామని పైరవీలకు తావు లేదని ఎమ్మెల్యే బొజ్జపటేల్ విశ్వబ్రాయి సమావేశంలో స్పష్టం చేశారు సీనియర్ జూనియర్ ప్రస్తావన లేకుండా ప్రజాక్షేత్రంలో పనిచేస్తున్న వాళ్లకు అండదండగా ఉంటామని స్థానిక ఎన్నికల్లో గ్రామ వార్డు పట్టణ మండల స్థాయిలో అందరి సమక్షంలోనే ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తిని నిర్ణయిస్తామని అన్నారు అనవసర ఆరోపణలు వాదనలు ప్రతిపక్షాలను తిప్పికొట్టే సత్తా లేని వ్యక్తులు కోవటులు పార్టీని వదిలితే సంతోషిస్తామన్నారు ప్రస్తుతం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు మీ సత్తాను ప్రజల్లో నిరూపిస్తుంది కనుక కష్టపడి పని చేయాల్సిన అవసరం మీపై ఉందని కారా ఖండిగా ఎమ్మెల్యే బొజ్జు తేల్చి చెప్పారు పార్టీ పరిశీలకులకు చలో చెపుతూ ఖానాపూర్ నియోజకవర్గంలో అన్ని తానై తనదైన స్థాయి-ంలోనే సత్తా చాటుతానన్న విశ్వాసాన్ని రాష్ట్ర పరిశీలకులు చంద్రశేఖర్ గౌడ్ అవేజ్ జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీహర్రావు లకు కల్పించారు ఈ నియోజకవర్గంలో గ్రూపులు లేవని స్పష్ట చేశారు

## రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపికను వేగవంతం చేయండి:

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే15 ,( ప్రజాజ్యోతి ).** రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆయన ఈ పథకం లబ్ధిదారుల ఎంపికపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. దరఖాస్తుల పరిశీలన, ప్రస్తుత స్థితిగతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, మండలాల వారీగా ఎంపిక ప్రక్రియను రేపటిలోగా పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అర్హులైనవాటిని బ్యాంకులకు పంపించే ప్రక్రియను వేగంవంతం చేయాలన్నారు. బ్యాంకులకు చేరిన దరఖాస్తుల పరిశీలనను త్వరగా పూర్తిచేయాలని బ్యాంకు



అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ గోవింద్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం

### బ్యాంకులు, ఎంపీ డీవోలు స మన్వయంతో దరఖాస్తులను నాలుగు రోజుల్లో పరిశీలించాలి

### అర్హులైన, అనార్హులైన వారి జా బితా ను తయారు చేయాలి

### రెండు షిఫ్ట్ లుగా ఆపరెటర్లను నియమించి దరఖాస్తులను పూర్తి చేయాలి

### ఎంపీడీవో టీమ్, బ్యాంక్ అధి కారుల సిబ్బంది కలసి బ్యాం కులకు పంపిన జాబితాను పరి శీలించి నివేదిక సమర్పించాలి

### రోజువారీ నివేదిక సమర్పించాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో,మే15, (ప్రజా జ్యోతి)** రాజీవ్ యువ వికాసం దరఖా స్తుల పరిశీలన పై ప్రత్యేక అధి కారులు, ఎంపీడీవో లు, బ్యాం క్ మేనేజర్లు, అధికారులతో గు రువారం జిల్లా కలెక్టరేట్ సమా వేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటిడిఎ పిఓ ఖు ష్బూ గుప్తా తో కలసి సమీక్ష స మావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల లెవెల్లో పరిశీలించిన దరఖాస్తుల వివ రాలను సంబంధిత బ్యాంకు లకు తదుపరి చర్య నిమిత్తం పంపాలని ఆన్నారు. జిల్లా కలె క్టర్ రాజర్షి షా మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కింద నమోదైన అన్ని దరఖాస్తు లను పూర్తిస్థాయిలో బ్యాంక ర్లు, ఎంపిడిఓలు సోమవారం 19వ తేదీలోగా పూర్తిగా పరిశీ లన జరపాలని అందుకు బ్యాంకర్లకు అనువుగా ఇద్దరు ఆపరేటర్లను నియమించి ఉద యం, సాయంత్రం షిఫ్ట్ వారీగా విధులు నిర్వహించడం జరుగు తుందని ఆన్నారు. రాజీవ్ యు వ వికాసం కింద నమోదు కాబ డిన దరఖాస్తుల సంఖ్య 48,29 6 ఇందులో నేటి వరకు 43,41 7 వేలు (డెస్క్ వెరిఫికేషన్)దర ఖాస్తులను మండల స్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలి పారు. ఇప్పటి వరకు బ్యాంకు లకు పంపించిన దరఖాస్తులు 32,283.బ్యాంక్, ఎంపీడీవో ఆపరెటర్ల సహకారం తో వచ్చి న దరఖాస్తులను బ్యాంక్ మేనే జర్లు పరిశీలన ప్రక్రియ వేగవం తం చేసి సోమవారం లోగా జా బితాను అందించాలని ఆన్నా రు.బ్యాంకుల ద్వారా జాబితా పూర్తయిన తరువాత ఎంపీడీ వోలు ఫైనల్ జాబితా తయా రుచేసి పంపాలని తెలిపారు. సమావేశంలో ఈ డి ఎస్సి కా ర్పోరేషన్ మనోహర్, సీఈఓ జి తెందర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఉత్పల్ కుమార్, బ్రాంచ్ మేనే జర్ లు, మున్సిపల్ కమిషన ర్, సీవీయన్ రాజు, ప్రత్యేక అ ధికారులు, ఎంపీడీ వోలు, ఎం పిఓ లు, ఈ సమావేశం లో గూగుల్ మీట్ ద్వారా అన్ని మండ లాల బ్యాంక్ అధికారు లు, తదితరులు పాల్గొన్నారు.



## పెద్దకర్మ కార్యక్రమానికి హాజరైన గజానంద్ నాయక్

**నార్నూర్ మే 15(ప్రజా జ్యోతి)** మండలంలోని గుండాల గ్రామానికి చెందిన రాథోడ్ యశ్వంత్ రావ్, తారాచంద్ ల మాతృమూర్తి స్వర్గీయ రాథోడ్ సుందల్ బాయి పెద్దకర్మ కార్యక్రమానికి లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ హాజరయ్యారు. ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. తన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డి నాయక్, భరత్ చౌహన్, డాక్టర్ నారాయణ, మధుకర్, మాజీ సర్పంచ్ రాజు నాయక్, రాథోడ్ యశ్వంతరావు,హరిచంద్ రాథోడ్, గణేష్ బాబూలాల్ మహారాజ్ మరియు కుటుంబ సభ్యులు బంధు మిత్రులు పాల్గొన్నారు.




## అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న వ్యకి అరెస్ట్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 15 (ప్రజాజ్యోతి)** అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్నాడన్న పక్క సమాచారంతో కొండాపూర్ ప్రాంతంలో నిర్మల్ గ్రామీణ ఎస్సై జి.లింబాద్రి సిబ్బంది ఏఎస్ఐ బాబారావు, హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్ పోలీస్ కానిస్టేబుల్ సంతోష్,అజిజ్,జితేందర్లు కలిసి ఆటో %దీ.చీ ూ 01ఖజ% 0868 ను పట్టుకొని తనిఖీ చేసి నిషేదిత గంజాయి ఉన్నా బదల నూర్ సింగ్ ఆటో డ్రైవర్, నివాసం: చింతగూడ తండా ,అల్లంపల్లి గ్రామం, కడం మండల వ్యక్తిని కొండాపూర్ బ్రిడ్జి దగ్గర పట్టుకున్నారు అతని వద్ద నుండి సుమారు 1.907 కేజీల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు ఈ కేసు విషయములో ఏ ఎస్ పి నిర్మల్ రాజేష్ మీనా నేతృత్వములో సమాచారం సేకరించి గంజాయి రవాణా చేసిన వ్యక్తి అరెస్టు చేసిన నిర్మల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మున్నూరు కృష్ణ, ఎస్ఐ.జి.లింబాద్రి, సిబ్బంది ఎస్సైబాబారావు హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్ పోలీస్ కానిస్టేబుల్ సంతోష్, అజీజ్,జితేందర్ బాలాజీ లను నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల అభినందించారు.

## నేడు నిర్మల్‌లో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 15 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లాలో భూభారత్ కార్యక్రమంలో పాల్గొనడానికి నిర్మల్ జిల్లాకు ఈనెల 16న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా పర్యటన నేపథ్యంలో కుంటాల మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, అదనపు ఎస్పీ అవినాష్ కుమార్‌లతో కలిసి పరిశీలించారు. మంత్రి పర్యటన సజావుగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులతో సమీక్షించి, తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. మంత్రి పర్యటన సజావుగా సాగేందుకు అందరూ కృషి చేయాలని ఆదేశించారు



## ఆ భూములు రైతులకు ఇప్పించండి

**బెల్లంపల్లి, మే 15(ప్రజాజ్యోతి)** గత 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న రైతుల భూమిలో అటవీ శాఖ అధికారులు వచ్చి ఈ భూములు అటవీ శాఖ భూములని ఇబ్బంది పెడుతున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి అన్నారు గురువారం కొత్తపల్లి రైతులతో కలిసి తాహసిల్దార్ కార్యాలయం లో దరఖాస్తు ఇచ్చారు ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఆ భూములు పై రైతులకి న్యాయం చేయాలనీ గత 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నారని ఆ భూములు సాగు చేసుకుంటున్నా రైతులకు పట్టాలు వచ్చే విధంగా సహకరించాలని తాహసిల్దార్ ని కోరారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ సర్పంచ్ కాపర్తి సుభాష్ భూమి సాగు చేసుకుంటున్నా రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారం దిశగా అధికారులు

**బెల్లంపల్లి, మే 15(ప్రజాజ్యోతి)** గిరిజనులకు అన్ని విధాల సహకరిస్తాం సహాయమందిస్తామని అనే దిశగా మండల త్రిసభ్య కమిటీ సభ్యులు అడుగులు వేశారు గురువారం తాండూర్ మండలంలోని రెచిని గ్రామపంచాయతీ పరిధిలో లోని గజ్జలపల్లి హాబిటేశన్ తోటి గూడాన్ని సందర్శించి గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు ఈ సందర్భంగా తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ మాట్లాడుతూ గత నెల ఏప్రిల్ 22వ తేదీన ఐటీడీఏ ఉట్నూరు పిఓ కుష్బూ గుప్త సందర్శించిన సమయంలో గ్రామస్తులు వారి సమస్యలను తెలియజేశారు అందులో ముఖ్యంగా గ్రామంలో త్రాగునీరు కోసం బోర్వెల్ చేతిపంపు కమ్యూనిటీ హాల్ భీమన్న దేవాలయం కావాలని అడగగా ఈ సమస్యలు పరిష్కారానికి ఈరోజు సమావేశం ఏర్పాటు చేసి గ్రామస్తులతో చర్చించి ఉన్నత అధికారులకు నివేదిక పంపివ్వడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ఎంపీడీవో శ్రీనివాస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసి కాలనీలో త్రాగు నీటి కష్టాలు

**బెల్లంపల్లి, మే 15(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా:బెల్లంపల్లి నియోజకవర్గంలో వేమనపల్లి మండలంలోని జిల్లెడ గ్రామంలో ఆదివాసీలు నివసించే కాలనీలో త్రాగునీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం అధ్యక్షులు భాగాల రాజన్న అధికారులపై మండిపడ్డారు. ఒక్కవైపు ఎండలు మండిపోతున్న ఎండలకు నీటిని కొనుకొని చేసి త్రాగుతున్నారని, నీళ్ళ కోసం అల్లాడిపోతున్న ప్రభుత్వం, అధికారులు, నాయకులు పట్టించుకోవడం లేదని సంబంధిత అధికారులు వెంటనే జిల్లెడ ఎస్టీ వాడలో మంచి నీటి బోరు వేయించి త్రాగునీరు అందించే విధంగా చూడాలన్నారు.

# అర్హులకు అందని ఇందిరమ్మ ఇళ్లు

## ఎమ్మెల్యే స్పందించాలి

**కడెం, మే 15 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పేద ల స్వప్నాలను నిజం చేసేల క్ష్యంతో ప్రతిష్టాత్మకంగా ప్రారం భించింది. ఆర్థికంగా వెనుకబడి ఉన్నవారు, ముఖ్యంగా గ్రామీ ణ ప్రాంతాలలోని పేదలు, ఈ పథకం కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. కానీ కొంత మం ది కారణంగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు అందడం లే దు. అధికారుల తప్పి దంతో ఆన్లైన్ వచ్చిన ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 ల కారణంగా అర్హులైన వారు ఇళ్లను కోల్పోతున్నారు. కడెం మండలం లింగా పూర్ గ్రామ పంచాయతీలో గోడలపై అతికించిన ఇందిరమ్మ ఇళ్ల అ ర్హుల జాబితాపై పలు ప్రశ్నలు వెల్లువెత్తున్నాయి. పంచాయ తీ అధికారులు, ఇందిరమ్మ కమిటీ వారు ఒక్కటై కొంత మంది అర్హులను కాదని అన ర్హులను ఎంపిక చేయడంతో అర్హులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. అధికారులు, నాయకు లు, స్పందించి అర్హులను గుర్తిం చి సరియైన న్యాయం చేయాల ని కోరుతున్నారు. అర్హులకు ఇ ళ్ళు అందకపోతే అర్హులు అందరూ కలిసి రోడ్డుపై రాస్తారోకో చేయడంతో పాటు, కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరుగుతుంది అని అంటున్నారు. అక్కడ కూడా న్యాయం జరగక పోతే మినిస్టర్, ముఖ్యమంత్రి వరకు ఈ విషయాలను సోషల్ మీడియా ద్వారా తెలియజేసేలా చేస్తాం అంటున్నారు.



### ఎమ్మెల్యేని కలిసిన అందని న్యాయం

నా పేరు ఊరే సౌందర్య, మాది కడెం మండలం లింగాపూర్ గ్రామం మా భర్త పేరు ఊరే రాజేశ్వర్ మాకు అత్త , మామ, కుటుంబ సభ్యులు ఎవరు లేరు. ఇల్లు, ఆస్తిపాస్తులు ఏమి లేవు. ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న, కానీ కొందరు అధికారులు, నాయకులు కారణంగా మాకు ఇందిరమ్మ ఇళ్ళు అందడం లేదు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కి తెలిపినపుడు, అనర్హులను గుర్తిస్తున్నాం, మీకు ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చేస్తా అని అన్నారు. కానీ గ్రామంలో గ్రామ పంచాయతీ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల లిస్ట్ అతికించారు. మా కంటే పేద వారికి ఇల్లు అందితే సంతోషమే, కానీ మా కన్నా అన్ని వున్న వారికి ఇల్లు ఇచ్చి, మాకు ఇవ్వక పోవడం ఏంటి అనేది మా బాధ అధికారులు, నాయకులు స్పందించి అర్హులైన వారికి ఇల్లు వచ్చేల చూడాలని కోరారు.



## నూతన చట్టం ప్రకారం భూసమస్యల పరిష్కారానికి చర్యలు

మొదటి పేజీ తరువాయి...




దరఖాస్తులు స్వీకరించి నూతన చట్టం ప్రభు త్వ ఆదేశాల ప్రకారం భూ స మస్యలు పరిష్కారానికి చర్య లు తీసుకోవడం జరుగుతుంద న్నారు.గతంలో ప్రజలు తహ సీల్దార్, ఆర్డీఓ లేదా కలెక్టర్ కా ర్యాలయాలకు వెళ్లాల్సివచ్చే దని, కానీ ఇప్పుడు అధికారు లు స్వయంగా తమ తమ గ్రా మాలకే వచ్చి ప్రజల నుండి దరఖాస్తులను స్వీక రిస్తున్నా మని అన్నారు.ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అమలులోకి తెచ్చి న భూ భారతి చట్టం కింద రై తులు, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీ లన జరిపిన మీదట, క్షేత్రస్థా యిలో సమగ్ర విచారణ చేయా లని కలెక్టర్ రెవెన్యూ బృందా లను ఆదేశించారు. భూ భార తి పైలెట్ ప్రాతిపాదికన భోరజ్ మండలం రాంపూర్ టి, ఫౌజ పూర్ గ్రామాలలో నిర్వహించిన రైతు సదస్సుల సందర్భంగా వ చ్చిన దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్ప కుండా పాటిస్తూ, నూతన ఆర్ ఓ ఆర్ చట్టంలో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాల్సి ఉంటుందని అన్నారు. రెవెన్యూ అధికారు లు, సిబ్బందితో కలెక్టర్ సమా వేశమై భూ భారతి దరఖాస్తుల పరిశీలన, విచారణ అంశాలపై మార్గనిర్దేశం చేశారు. రెవెన్యూ గ్రామాలలో నిర్వహించిన సద స్సుల సందర్భంగా వచ్చిన దర ఖాస్తులను పరిశీలించారు. వీ టిని క్షుణ్ణంగా పరిశీలించి, ప క్కాగా ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వ హించాలని, ప్రతి అంశాన్ని ఎం తో జాగ్రత్తగా, సమగ్రంగా పరిశీ లించాలని హితవు పలికారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, భూ భారతి లోని నిబంధనల పై ప రిపూర్ణమైన అవగాహనను కలి గి ఉన్నప్పుడే, తప్పిదాలకు తా వులేకుండా దరఖాస్తుల పరిశీ లన, విచారణ ప్రక్రియలను ని ర్వహించడం జరుగుతుందని అన్నారు. ముందుగా డెస్క్ వ ర్క్ ద్వారా రెవెన్యూ రికార్డుల తో దరఖాస్తులో వివరాలను సమగ్రంగా పరిశీలన చేసుకోవా లని, అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి నిబంధనలకు అనుగుణం గా విచారణ జరపాలన్నారు. భూ భారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థను అమలు చేస్తున్నం దున, ప్రతి దరఖాస్తును ఎంతో జాగ్రత్తగా పరిష్కరించాల్సి ఉం టుందని, దరఖాస్తు దారుడు తిరిగి అప్పీలుకు వెళ్లే పరిస్థితి ఉత్పన్నం కాకుండా నిబంధన లు, మార్గదర్శకాలకు అనుగు ణంగా విచారణ జరిపి వాస్తవ పరిస్థితులతో కూడిన అభిప్రా యాలను నివేదికలో పేర్కొనా లని కలెక్టర్ సూచించారు. క్షేత్ర స్థాయి పరిశీలన, విచారణ ప్రక్రి యలు నిర్వహించే సమయం లో ప్రతి ఒక్కరు సంయమనం తో వ్యవహరించాలని అన్నా రు. సాదా బైనామాలు, పీఓటీ దరఖాస్తులకు సంబంధించి రి కార్డుల పరిశీలన, సాధారణ వి చారణలు మాత్రమే జరపాల ని, హైకోర్టులో స్టే తొలగిన మీద ట, ప్రభుత్వం వెలువరించే మా ర్గదర్శకాలకు అనుసరిస్తూ సా దా బైనామా, పీ.ఓ.టీలను క్ర మబద్దీకరించడం జరుగుతుం దని దరఖాస్తు దారులకు స్ప ష్టంగా తెలియజేయాలని సూ చించారు. ఒకే దరఖాస్తులో ఒ కటి కంటే ఎక్కువ సంఖ్యలో భూ సమస్యలను పొందు పరి స్తే, ప్రతి సమస్యను తప్పని సరిగా పరిశీలిస్తూ వేర్వేరుగా విచారణ జరపాలని అన్నారు. దరఖాస్తుల పరిశీలన, క్షేత్రస్థా యి విచారణ ప్రక్రియలు చేప ట్టి, వారం రోజు ల్లో పూర్తి చే యాలని, క్షేత్ర స్థాయి విచా రణ లో జాప్యానికి తావులే కుండా, రెవెన్యూ బృందాలు సమన్వయంతో పనిచేస్తూ నిర్ణీ త గడువులోపు దర ఖాస్తుల పరిశీలన, విచారణలు పూ ర్తి చేయాలని కలెక్టర్ సూ చించా రు. రెవెన్యూ సదస్సు లో ఆర్ డి ఓ వినోద్ కుమార్, తహసీ ల్దార్లు రాజేశ్వరి, నలంద ప్రియ, రెవెన్యూ సిబ్బంది, రైతులు, గ్రా మస్తులు, తదితరులు రైతులు పాల్గొన్నారు.



## కేంద్రీయ విద్యాలయ స్థల పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్‌ను కలిసిన కేంద్ర బృందం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 15 ,( ప్రజాజ్యోతి).** జిల్లాలో కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు సంబంధించి గురువారం కేంద్రీయ విద్యాలయ దక్షిణ భారత విభాగం డిప్యూటీ కమిషనర్ మంజునాథం, అసిస్టెంట్ కమిషనర్ అనురాధ, జిల్లా కలెక్టర్ అభిలాషా అభినవ్‌ను కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాసర మండలంలో కేంద్రీయ విద్యాలయ స్థాపనకు అవసరమైన స్థలాలను బృందం పరిశీలించిన విషయాన్ని కలెక్టర్‌కు వివరించారు. వసతి, మౌలిక సదుపాయాలపై చర్చించారు. కేంద్ర విద్యాలయ నిర్మాణానికి అనుకూలమైన ప్రాంతాన్ని గుర్తించేందుకు భౌగోళిక పరిస్థితులు, కమ్యూనికేషన్ సదుపాయాలు, భవిష్యత్ అవసరాలన్నిటినీ పరిగణనలోకి తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందితో దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు,అరెస్ట్

### పోలీస్ పెట్రోల్ బంక్‌లో నిందితుడు సిబ్బందితో దురుసు ప్రవర్తన, వాగ్వాదం

### ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్



**ఆదిలాబాద్ టౌన్ మే 15, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న పోలీస్ పెట్రోల్ బంక్ లో పోలీస్ సిబ్బంది పట్ల దురుసు గా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు న మోదు చేసి అరెస్టు చేసినట్లు ఒకటో పట్టణ సిఐ బి.సునీల్ కుమార్ తెలిపారు. గత 6 న నేరస్థుడు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెం దిన మోసిన్ ఖాన్ మద్యం తా గి పోలీస్ పెట్రోల్ బంక్ వద్ద పె ట్రోల్ కొరకు పోలీస్ వారితో గో డవపడగా అట్టి వ్యక్తిని గురు వారం ఎన్ టి ఆర్ చౌక వద్ద పట్టుకొని అతని వద్ద ఉన్న మోటార్ సైకిల్ ను జప్తు చేసి అతడిని రిమాండ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. అత నిపై క్రైమ్ నెంబర్ 238/25 తో కేసు నమోదు చేయడం జరి గిందని,ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ బి సునీల్ కుమార్ తెలిపారు.